रजिस्टी सं डी--२२१
Registered No. D--221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 Paise
మూల్యము: రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురించబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | सोमवार | ९ अगस्त, १९९३ / १८ श्रावण, १९१५ शक | खंड ८ |
| No. 3 | New Delhi | Monday | 9th August, 1993 / 18th Sravanam, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | సోమవారము | 9 ఆగస్టు, 1993 / 18 శ్రావణం, 1915 శక | సంపుటము 8 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th July, 1993/6th Sravanam, 1915 Saka

The translations in Telugu of the following, namely :-

(1) The Cooperative Societies Act, 1912 (Act 2 of 1912); (2) The Societies Registration Act, 1860 (Act 21 of 1860); (3) The Handlooms (Reservation of Articles for Production) Act, 1985 (Act 22 of 1985); (4) The Carriers Act. 1865 (Act 3 of 1865); (5) The Explosives Act, 1884 (Act 4 of 1884) and (6) The Disturbed Areas (Special Courts) Act, 1976 (Act 77 of 1976) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts ( Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 22 జూలై, 1993/6 శ్రావణం, 1915 శక

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది కోపరేటివ్ సొసైటీస్ యాక్టు, 1912 (1912 లోని 2వ చట్టము); (2) ది సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు, 1860 (1860 లోని 21వ చట్టము); (3) ది హ్యాండ్‌లూమ్స్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్ ఫర్ ప్రొడక్షన్) యాక్టు, 1985 (1985 లోని 22వ చట్టము); (4) ది క్యారియర్స్ యాక్టు, 1865 (1865 లోని 3వ చట్టము); (5) ది ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు, 1884 (1884 లోని 4వ చట్టము) మరియు (6) ది డిస్టర్బ్‌డ్ ఏరియాస్ (స్పెషల్ కోర్ట్స్) యాక్టు, 1976 (1976 లోని 77వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వాహకుల చట్టము, 1865

(1865 లోని 3వ చట్టము)

(14 ఫిబ్రవరి, 1865)

సామాన్య వాహకుల హక్కులకును బాధ్యత (దాయిత్వము)లకును సంబంధించిన చట్టము.

చేరవేయుటకై సామాన్య వాహకులకు అందజేసిన ఆస్తి నష్టమునకుగాను లేక దానికి కలిగిన చెరుపునకు గాను వారి బాధ్యతను పరిమితం చేసికొనుటకు వారికి వీలు కలిగించుటయే కాకుండా, వారుగాని, వారి సేవకులు లేక ఏజెంట్లు గాని చేసిన నిర్లక్ష్యము లేక అపరాధిక కార్యముల వలన అట్టి ఆస్తి నష్టమునకు లేక చెరుపుకు వారి బాధ్యతను తెలియజెప్పుట కూడ ఉపయుక్తమైనందున, ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:- ప్రస్తావన.

1. ఈ చట్టమును వాహకుల చట్టము, 1865 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- అర్థాన్వయ ఖండము.

"సామాన్య వాహకుడు" అను పదము, ప్రభుత్వము మినహా, ఆస్తిని అద్దెకు భూమార్గమున లేక అంతర్దేశీయ నౌకామార్గమున ఒక స్థలము నుండి మరొక స్థలమునకు ఎట్టి భేదభావము చూపకుండ అందరు వ్యక్తుల కొరకు రవాణా చేసెడి వర్తకముచేయు వ్యక్తిని సూచించును.

"వ్యక్తి" అను పదమునందు నిగమితమైనను కాకున్నను, వ్యక్తుల ఏదేని అసోసియేషను లేక నికాయము చేరియుండును.

x x x x x x x x x

3. చేరవేయుటకై ఏ సామాన్య వాహకునికైనను అందజేసిన ఆస్తి ఒక వంద రూపాయలకు మించిన విలువగలదియు, ఈ చట్టమునకు గల అనుసూచిలో తెలిపినట్టిదియు అయి యున్నప్పుడు, చేరవేయవలసిన అట్టి ఆస్తిని అందజేయు వ్యక్తి లేక ఈ విషయములో తగు విధముగా ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తి అట్టి వాహకునకు లేక అతని ఏజెంటుకు దాని విలువను, వర్ణనను అభివ్యక్తముగా వెల్లడించిననే తప్ప, ఆ ఆస్తి నష్టమునకు లేక దానికి కలిగిన చెరుపునకు అట్టి వాహకుడు బాధ్యుడు కాడు. ఒక వంద రూపాయలకు మించిన విలువగల కొన్ని సరుకుల నష్టమునకు బాధ్యత ఉండునని అందజేసిననే తప్ప, వాహకులు బాధ్యులు కాకుండుట.

4. అట్టి ప్రతి వాహకుడు ఒక వంద రూపాయల విలువకు మించిన మరియు పైన తెలిపిన వివరములు గల ఆస్తిని చేరవేయుటలో వాటిల్లగల ముప్పు విషయంలో బాధ్యత తీసికొన్నందులకు అతడు నియతం చేసిన రేట్ల చొప్పున చెల్లింపును కోరవచ్చును: అట్టి ఆస్తిని చేరవేయుటకు వాహకుడు నియతముచేసిన రేట్ల చొప్పున చెల్లింపును కోరవచ్చును.

అయితే, అట్టి వాహకుడు సాధారణమైన ఛార్జి కంటే ఎక్కువ రేటు చొప్పున చెల్లింపు కొరకు హక్కు కలిగియుండుటకు అతడు కోరునటువంటి ఎక్కువ

చార్జీలను గురించి, ఆంగ్లములోను, అతడు అట్టి వర్తకమును కొనసాగించునట్టి ప్రాంతపు దేశీయ భాషలోను ముద్రించిన లేక వ్రాసిన నోటీసును, చేరవేయుటకై ఆస్తిని స్వీకరించు స్థలములో ప్రదర్శించునట్లు చేయవలెను.

*ఆస్తి నష్టము లేక చెరుపు విషయమున వసూలుచేయుటకు హక్కుకలిగిన వ్యక్తి దానిని చేరవేయుటకై చెల్లించిన డబ్బును కూడా తిరిగి వసూలు చేసికొన వచ్చును.*

5. చేరవేయుటకై అట్టి వాహకునకు అందజేసిన ఒక వంద రూపాయల విలువకు మించిన, మరియు పైన తెలిపిన విసగములుగల ఆస్తికి నష్టము లేక దానికి చెరుపు కలిగిన సందర్భములో, దాని విలువ మరియు వర్ణన వెల్లడించబడి యుండి ఈ చట్టము ద్వారా నిబంధించిన రీతిగా చెల్లింపు కోరబడియున్నప్పుడు, అట్టి నష్టము లేక చెరుపు విషయమున వసూలు చేయుటకు హక్కు కలిగియున్న వ్యక్తి, పైన తెలిపిన విధముగా అట్టి ముప్పు విషయంలో బాధ్యత తీసికొన్నందుకు ప్రతిఫలముగా అట్టి వాహకునకు వాస్తవముగా చెల్లించిన ఏదేని డబ్బును కూడా తిరిగి వసూలు చేసికొనుటకు హక్కు కలిగియుండును.

*ఎట్టి ఆస్తి విషయమున వాహకునకు గల బాధ్యత పబ్లికు నోటీసు ద్వారా పరిమితము కాదు లేక ప్రభావితము కాదు. కొన్ని వినాయింపులతో వాహకులు ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా బాధ్యతను పరిమితము చేయవచ్చును.*

6. ఈ చట్టమునకు గల అనుసూచిలో తెలిపిన వర్ణనకుచెందక, చేర వేయుటకై ఎవరేని సామాన్య వాహకునకు అందజేసిన ఏదేని ఆస్తి నష్టమునకు లేక దానికి కలిగిన చెరుపునకు అతని బాధ్యత ఏదేని పబ్లికు నోటీసు ద్వారా పరిమితమైనట్లు గాని ప్రభావితమైనట్లు గాని భావించరాదు; కాని, 1863 లోని 22వ చట్టము (ప్రైవేటు వ్యక్తులచే లేక కంపెనీలచే నిర్మించబడు ప్రజోపయోగ నిర్మాణముల కొరకు భూమిని తీసికొనుటకై నిబంధించుటకు, మరియు ఆ విధముగా తీసికొనిన భూమిపై నిర్మాణము చేయుటను మరియు నిర్మాణముల వినియోగమును క్రమబద్ధము చేయుటకైన చట్టము) యొక్క నిబంధనల క్రింద నిర్మించిన రైలు రోడ్డు లేక ట్రాము రోడ్డు సొంతదారుకానట్టి, ఎవరేని అట్టి వాహకుడు పైన కడపట తెలిపిన విధముగా అందజేసిన అట్టి ఆస్తి సొంతదారుచే లేక అట్టి సొంతదారుచే ఆ విషయమున తగు విధముగా ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిచే సంతకము చేయబడిన ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా, దానిపట్ల తనకుగల బాధ్యతను పరిమితము చేసికొనవచ్చును.

*1863 లోని 22వ చట్టము క్రింద నిర్మించిన రైలు రోడ్డు లేక ట్రాము రోడ్డు సొంతదారుయొక్క బాధ్యత ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా పరిమితము కాదు. రైలు రోడ్డు లేక ట్రాము రోడ్డు సొంతదారు, నష్టము లేక చెరుపుకొరకు ఏ సందర్భంలో జవాబుదారు అగును.*

7. చేరవేయుటకై, సదరు 1863లోని 22వ చట్టపు నిబంధనల క్రింద నిర్మించిన ఏదేని రైలు రోడ్డు లేక ట్రాము రోడ్డు సొంతదారుకు అందజేసిన, ఈ చట్టమునకు గల అనుసూచిలో తెలిపిన వర్ణనకు చెందని ఏదేని ఆస్తియొక్క నష్టమునకు లేక దానికి కలిగిన చెరుపునకు అతనికి గల బాధ్యత ఏదేని ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా పరిమితమైనట్లు గాని ప్రభావితమైనట్లు గాని భావించరాదు; కాని చేరవేయుటకై అట్టి రైలు రోడ్డు లేక ట్రాము రోడ్డు సొంతదారుకు అందజేసిన ఆస్తి నష్టము లేక దానికి కలిగిన చెరుపు అతని లేక అతని ఏజెంట్లు లేక సేవకులు చేసిన నిర్లక్ష్యము లేక అపరాధిక కార్యము మూలముగా జరిగినప్పుడు మాత్రమే, అట్టి ఆస్తి నష్టమునకు లేక చెరుపునకు అతడు బాధ్యుడగును.

*సామాన్య వాహకుడు, తన లేక తన ఏజెంటు నిర్లక్ష్యము లేక కపటము వలన జరిగిన నష్టమునకు లేక చెరుపునకు బాధ్యుడగుట.*

8. ఇందు ఇంతకుపూర్వము ఏమి ఉన్నప్పటికినీ, ప్రతి సామాన్య వాహకుడు, చేరవేయుటకై తనకు అందజేసిన ఏదేని ఆస్తి, తాను గాని తన ఏజెంట్లు లేక సేవకులు గాని చేసిన అపరాధిక కార్యము వలన నష్టమైనయెడల లేక దానికి చెరుపు జరిగినయెడల, అట్టి నష్టమునకు లేక చెరుపునకు దాని సొంతదారుకు బాధ్యుడై యుండును, మరియు 3వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించునదై దాని విషయమున ఆ పరిచ్ఛేదము ద్వారా కోరబడినట్లు వెల్లడించబడని ఆస్తికానట్టి ఏదేని అట్టి ఆస్తి నష్టము లేక చెరుపు కొరకు కూడా, అట్టి నష్టము లేక చెరుపు వాహకుని లేక

ఎవరేని అతని ఏజెంట్లు లేక సేవకుల నిర్లక్ష్యము మూలముగా జరిగినచో, నౌంతదారుకు బాధ్యుడై యుండును.

9. చేరవేయుటకై సామాన్య వాహకునకు అప్పగించిన సరుకులు నష్టమై నందుకు, వాటికి చెరుపు కలిగినందుకు లేక వాటిని అతడు అందజేయనందుకు ఆ సామాన్య వాహకునిపై తేబడిన ఏదేని దావాలో, అట్టి నష్టము, చెరుపు లేక అందజేయకపోవుట, ఆ వాహకుడు లేక అతని సేవకులు లేక ఏజెంట్లు చేసిన నిర్లక్ష్యము లేక ఆపరాధిక కార్యము మూలముగానే జరిగినదని వాది రుజువు చేయనక్కరలేదు. నష్టము, చెరుపు లేక అందజేయక పోవుట కొరకైన దావాలలో వాదులు నిర్లక్ష్యము లేక ఆపరాధిక కార్యము జరిగినట్లు రుజువు చేయ నక్కరలేదు.

10. చేరవేయుటకై సామాన్య వాహకునకు అప్పగించిన సరుకులు నష్టమై నందుకు లేక వాటికి హాని కలిగినందుకు ఆ సామాన్య వాహకునిపై దావా ఏదియు-ఆ దావా వేయుటకు ముందు మరియు ఆ నష్టము లేక హానిని గురించి వాదికి మొదట తెలిసిన సమయము నుండి ఆరు మాసముల లోపల ఆ నష్టము లేక హానిని గూర్చి వ్రాతమూలకమైన నోటీసును ఆ వాహకునకు ఇచ్చిననే తప్ప-, వేయరాదు. నష్టము లేక హానిని గూర్చిన నోటీసును ఆరు మాసముల లోపల ఈయవలసి యుండుట.

11. రాజ్య ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము నకు గల అనుసూచిలో ఉన్న సరుకుల జాబితాలో చేర్పులు చేయవచ్చును, మరియు ఏదేని అట్టి అధిసూచన జారీచేయబడిన మీదట, ఆ అనుసూచిని తదనుసారముగా సవరించినట్లు భావించవలెను. రాజ్య ప్రభుత్వము అనుసూచిలో చేర్పులు చేయుట.

<u>అనుసూచి</u>

బంగారు మరియు వెండి నాణెము.
తయారైన లేక తయారుకాని స్థితిలో బంగారము లేక వెండి.
రత్నములు మరియు ముత్యములు.
ఆభరణములు.
ఏ రకపువైనను గడియారములు, టైంపీసులు.
చిన్న ఆభరణములు.
బిల్లులు మరియు హుండీలు.
కేంద్ర ప్రభుత్వ కరెన్సీ నోట్లు, లేక ఏదేని బ్యాంకు నోట్లు లేక డబ్బు చెల్లింపు కొరకు ఇంగ్లీషు లేక విదేశీ (సెక్యూరిటీలు) ప్రతిభూతులు.
స్టాంపులు మరియు స్టాంపు కాగితములు.
మ్యాపులు, ప్రింట్లు, కళాఖండాలు.
వ్రాతలు.
హక్కుమూల దస్తావేజులు.
బంగారు లేక వెండిప్లేటు లేక బంగారు లేక వెండితో పూతపూయబడిన వస్తువులు.
గాజు (గ్లాస్)
చైనా మట్టిపాత్రలు.
ఇతర పదార్థములతో రూపొందించినదైనను కాకున్నను తయారైన లేక తయారుకాని స్థితిలో పట్టు.
శాలువలు మరియు లేసు.

విలువైన లోహములతో కుట్టుపని (ఎంబ్రాయిడరీ) చేసిన లేక అట్టి లోహములతో కూడియున్న వస్త్రములు, టిష్యూలు.
దంతముతో చేసిన, నల్లచేవమాను (ఎబోనీ), లేక గంధపుచెక్క సామగ్రి.
కళాత్మకమైన మట్టిపాత్రలు మరియు పాలరాయితో చేసిన అన్ని వస్తువులు.
ఫర్లు.
ప్రభుత్వ ప్రతిభూతులు (సెక్యూరిటీలు).
నల్లమందు.
పగడములు (కోరల్).
కస్తూరి, అత్తరు, మంచి గంధపు నూనె మరియు అత్తరు లేక ఇతర పరిమళ ద్రవ్యాల తయారీలో ఉపయోగించు ఇతర నూనెలు.
వాయిద్య మరియు విజ్ఞాన పరికరములు.
ఈకలు.
మాదక పదార్థాలు లేక గంజాయి (హెంపు).
ముడి రబ్బరు.
జేడ్, జేడ్-రాయి, మరియు అంబరు.
గురుచంద్ లేక గురుచందనము.
చలనచిత్రములు మరియు ఉపకరణములు.
జాఫిర్ మొహ్ర ఖతాయి.
ప్లాటినము.
ఇరిడియము.
పలాడియము.
రేడియము, దాని తయారీలు.
టంటాలం.
ఆస్మియం.
రుతేనియం.
రోడియం.
అగర్‌ఉడ్.